indiavidya.com

# కాంపోజిట్ కోర్సు – తెలుగు – ప్రశ్నపత్రం

**తరగతి : 10వ** **మార్కులు : 60**

**ప్రథమ భాష : తెలుగు** **సమయం : 3 గంll**

## I. చదవడం – అవగాహన చేసుకోవడం.

**అ) కింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1=5**

ఆంబోతుల్లా ఉన్న నలుగురు వ్యక్తులు ఎగబడి ఏకబిగిన నరికేస్తుండగా చెట్టు తాలూకు యజమానిలా ఉన్న ఓ పెద్దమనిషి నడుముకు చేతులేసుకొని నిలబడి వాళ్ళకి సూచనలిస్తున్నారు. మాలాంటి అమాయక ప్రాణులు ఆ చెట్టుపైన జీవిస్తున్నాయని, వాటిగూళ్ళు, గుడ్లు, పిల్లలు చిన్నాభిన్నమవుతాయని కనీస కనికరం కూడా తనట్టుగా ఎగబడి పోతున్నారు. నాశనం చేయడానికే తప్ప నిర్మించడానికి జన్మించలేమన్నట్లు వారి ప్రతాపాన్నంతా ఆ చెట్టు మీద చూపిస్తున్నారు.

1. పై విషయాన్ని బట్టి అక్కడేం జరుగుతోంది?
2. అక్కడ సూచనస్తున్నదెవరు?
3. వారిలో ఎలాంటి ఆలోచన లేకుండా పోయింది?
4. “ఒక్కసారిగా” అనే అర్థాన్నిచ్చే పదం గుర్తించండి.
5. “మాలాంటి అమాయక ప్రాణు/” అని ఎవరు అనుకొని ఉండవచ్చు?

indiavidya.com

**ఆ) కింది పద్యానికి మీ సొంతమాటల్లో భావం రాయండి.** **5×1=5**

శివరాజంతట మేల్కుసుగు దెరలో స్నిగ్ధాంబుద చ్ఛాయలో
నవసాదామిని బోలు నాయసన కాంతా రత్నమున్ భక్తి గా
రవముల్ వారగ జూచి పల్కె “వనితారత్నంబు లీ భవ్య హైం
దవ భూజంగమ పుణ్యదేవతలు : మాతా! తప్పుసైరింపుమీ!”

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

### ఎ) లఘు సమాధాన ప్రశ్నలు

**అ) కింది ప్రశ్నలకు 4 లేక 5 వాక్యాలలో జవాబులు రాయండి.** **4×3=12**

1. పి.వి.నరసింహారావు రచనా శైలిని గూర్చి రాయండి.
2. నగరజీవితం ఎలాంటిదో రాయండి.
3. ‘కన్నులపండువ’ అంటే నీకేమి అర్థమైంది? ఉదాహరణతో సమన్వయించండి.
4. ‘పండితుడు సంపద లేకున్నా శోభిస్తాడు’ అనే మాట సమంజసమేనా? ఎందుకు?

indiavidya.com

indiavidya.com



**బి) వ్యాసరూప సమాధాన ప్రశ్నలు**

**అ) కింది ప్రశ్నలలో ఏవైనా మూడింటికి 10 లేక 12 వాక్యాల్లో జవాబులు రాయండి. ప్రతి భాగం నుండి ఒక ప్రశ్న రాయాలి.** **3×6=18**

**పద్యభాగం :** 1. మాతృభావన సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
బసవని పెళ్ళి ఆధారంగా వివాహ సంప్రదాయాలు రాయండి.

**గద్యభాగం :** 2. నగరజీవనం పల్లెజీవనాల్లో నీకేది నచ్చిందో వివరిస్తూ రాయండి. (లేదా)
పక్షి గూళ్ళు ఎలా ఉంటాయి? వాటినిర్మాణం గూర్చి వర్ణించండి.

**ఉపవాచకం :** 3. రాముని పాత్ర చిత్రణ గురించి రాయండి. (లేదా)
రామాయణం విశిష్ఠతను గూర్చి రాయండి.

**సి) సృజనాత్మక వ్యక్తీకరణ**

**అ) కింది వానిలో ఏవేని 2 ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2×5=10**

1. శతక పద్యాల్లో నీతిని గూర్చి మిత్రునికి లేఖ రాయండి.
2. నీ చుట్టూన్న ప్రకృతిని వర్ణిస్తూ 10 పంక్తుల వచన కవిత రాయండి.
3. స్త్రీల చైతన్యంపై 10 నినాదాలు తయారుచేయండి.

## III. భాషాంశాలు

**ఎ) పదజాలం**

**అ) గీతగీసిన పదాలకు నానార్థాలు రాయండి.** **2×1=2**

1. <u>కాలం</u> కలిసిరావాలంటారు పెద్దలు.
2. <u>గురువు</u> సన్మార్గాన్ని చూపిస్తాడు.

indiavidya.com

**ఆ) గీత గీసిన పదాలకు పర్యాయపదాలు రాయండి.** **2×1=2**

1. <u>వృక్షాల</u> వల్లనే మనకు చల్లదనం.
2. మానవ <u>దేహం</u> అశాశ్వతమైనది.

ఇ) 'చిత్రగ్రీవం' పదానికి వ్యుత్పత్తి అర్థం రాయండి. **1×1=1**

**బి) వ్యాకరణాంశాలు**

**అ) కింది పదాలను విడదీసి సంధిని గుర్తించండి.** **2×1=2**

1. సజ్జనుడు
2. వారందరూ

**ఆ) కింది ప్రశ్నలకు కోరిన విధంగా రాయండి.** **3×1=3**

1. "వనితారత్నము" పదానికి విగ్రహవాక్యం రాసి సమాసం పేరు రాయండి.
2. "శుభకరుడు, సురుచిరుడు, భవహరుడు, భగవంతుడెవడు..." ఈ పాదంలో ఉన్న అలంకారం గుర్తించండి.
3. "తెలుగు వెలుగు నెపుడు తీసినందించునోయి" ఈ తేటగీతి పద్యపాదానికి గురులఘువులు గుర్తించండి. గణ విభజన చేయండి.

indiavidya.com